జంకేను కలిసిన ఎమ్మెల్యే కేపీ

విశాలాంధ్ర-మార్కాపురం : వైసీపీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైె జంకె వెంకటరెడ్డిని మంగళవారం వైసీపీ ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి మార్యాద పూర్వకంగా కలసి సన్మానించి అభినందించారు. జంకేను కలసి అభినందనలు తెలిపిన వారిలో వైసీపీ రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ యమ్ షంషీర్ అలీభేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లం చెర్ల బాల మురళి క్రిష్ణ, రాష్ట్ర బిసి జనసభ ప్రధాన కార్యదర్శి పీఎల్పీ యాదవ్, శ్రీశైలం దేవస్థానం పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కనకదుర్గ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు ఎస్ కె.ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ దారివేముల హర్షిత, డి.భాగ్యలక్ష్మి ఉన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

నల్లవాగు సమీపంలో చెక్ డ్యాంను పరిశీలించిన సీఐ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని నల్లవాగు సమీపంలో చెక్ డ్యామ్ పేల్చి వేసిన సంఘటన మండలంలోని నల్లవాగు సమీపంలో చోటుచేసుకుంది. ఇరిగేషన్ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఎర్రగొండపాలెం సిఐ మారుతి కృష్ణ దోర్నాల ఎస్ఐ శ్రీనివాసరావు, బాంబు స్క్వాడ్, డాగ్స్ స్క్వాడ్, సగటు స్థలానికి వెళ్లి పరిశీలించారు. తాసిల్దార్ వేణుగోపాల్, ఇరిగేషన్ డిఈ పోత్రాజు, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. 236/3 సర్వే నెంబర్లులో చుక్కల భూమిలో వాగు వద్ద ఉన్న చెక్ డ్యాంను ఆ పొలం సంబంధించిన రైతు ఆ చెక్ డాములు కూల్చివేశారు. దీంతో అధికారులు సంఘటన స్థలంలో పరిశీలించారు. పరిశీలించిన అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

నేడే సీపీఐ నియోజకవర్గ సమావేశం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : నేడు ఎర్రగొండపాలెం నియోజకవర్గ సిపిఐ జనరల్ బాడీ సమావేశం నిర్వహించబడుతుందని పెద్దదోర్నాల మండలా సిపిఐ కార్యదర్శి విశ్వ రూపాచారి తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ మహాసభల నిర్ణయాలు, మరియు సమావేశంలో కార్యచరణ గురించి ఎవరు ఇచ్చినప్పుడు జరుగుతుందని తెలియపరిచారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్. నారాయణ, పాల్గొంటున్నారని తెలిపారు. కనుక ఈ సమావేశానికి వర్గంలోని సిపిఐ పార్టీ నాయకులు, పార్టీ సభ్యులు, పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

నేటి నుంచి అయ్యప్పస్వామి దేవాలయ ప్రారంభోత్సవాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ హరి హరసుత అయ్యప్ప స్వామి నూతన దేవాలయ ప్రారంభం, అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు బుధవారం నుంచి ప్రారంభం అవుతాయని కమిటీ వారు తెలిపారు. ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలతో, వేదమంత్రాల సాక్షిగా, బాజా భజంత్రీలతో, ప్రత్యేక హెూమాది కార్యక్రమాలతో, రోజుకు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ డిసెంబర్4 తేదీ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఈ కార్యక్రమాలకు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి దేవాలయ, ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని వారు కోరారు.

విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు

విశాలాంధ్ర-కొమరోలు : ప్రభుత్వ జూనియర్ కళాశాల కొమరోలు నందు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం బ్లడ్ గ్రూప్ పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొమరోలు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ చైతన్య దీపక్ ఆధ్వర్యంలో సిబ్బంది పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించి వారి వారి బ్లడ్ గ్రూపులను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ విజయ శంకర్ జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్, అర్థశాస్త్ర అధ్యాపకులు అబ్బూరి అల్లూరయ్య కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. సహకరించినటువంటి ప్రభుత్వ వైద్యశాల డాక్టర్‌కి ప్రోగ్రామ్ ఆఫీసర్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

591 మంది రైతులకు సున్నా వడ్డీ రాయితీ

విశాలాంధ్ర-కొమరోలు : 2020-21 సంవత్సరం రబి సీజన్‌కు గాను కొమరోలు మండలంలో 591 మంది రైతులకు సున్నా వడ్డీ రాయితీ వర్తించినట్లు స్థానిక మండల వ్యవసాయాధికారిని రాజశ్రీ తెలిపారు. లక్ష రూపాయలలోపు బ్యాంకులో రుణం పొంది, సకాలంలో అనగా సంవత్సరంలోపు రుణాలను తిరిగి చెల్లించిన రైతులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. కొమరోలు మండలంలో 591 మంది రైతులకు మొత్తం రూ.16,30,552 రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల పథకం ద్వారా వర్చువల్ విధానంలో సోమవారం రైతుల ఖాతాలకు జమ చేసినట్లు ఆమె తెలిపారు. వీటికి సంబంధించిన జాబితా రైతు భరోసా కేంద్రాల్లో ఉంచినట్లు ఆమె తెలిపారు. రైతులు ఆయా రైతుభరోసా కేంద్రాలకు వెళ్లి జాబితాలు చూసుకోవచ్చన్నారు.

బాల్య వివాహాలను నియంత్రించాలి

విశాలాంధ్ర-పెద్దారవీడు : బాల్య వివాహాలను అరికట్టడంలో ఆశ, అంగన్వాడి కార్యకర్తలు మొదలు మండల స్థాయి అధికారుల వరకు అందరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం హాలో ఐసిడిఎస్ మార్కాపురం ప్రాజెక్ట్ సిడిపిఓ అరుణ ఆధ్వర్యంలో మనవాడి కార్యకర్తలకు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు సచివాలయ సిబ్బందికి జరిగిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించినా ఎంపీడీవో రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఆశ, అంగన్వాడి కార్యకర్తలు మొదలుకొని పంచాయతీ సర్పంచి మండల స్థాయి అధికారులు కమిటీ సభ్యులు ప్రజలకు బాల్య వివాహాల నిరోధంపై అవగాహన కల్పించాలన్నారు. ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ బాలయ్య వివాహాలను కోస్తా ఇస్తే ఇచ్చే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ ఝాన్సీ, సూపర్వైజర్లు పి.లలిత సలోమి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించాలి

కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర-మార్కాపురం : సమాజంలోని ప్రతి ఒక్కరూ గౌరవప్రదంగా జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. ఇందుకోసం అసాంఘిక కార్యకలాపాలను విడనాడేలా పరివర్తన పేరుతో ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. నాటుసారా తయారీని విడనాడిన వారికి మెరుగైన జీవనోపాధి కల్పించేందుకు పశువులు, ఆటోలను అంద జేయడానికి మంగళవారం మార్కాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో పరివర్తన-2.0లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 97 గ్రామాలలో నాటుసారా తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారని చెప్పారు. రాష్ట్రానికి సారా రహితంగా మార్చాలన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడంతో ప్రస్తుతం 93 గ్రామాలు సారా రహితంగా పరివర్తనం చెందాయని తెలిపారు. నాటుసారా వలన వ్యక్తిగతంగా తయారీదారులకు చట్టపరంగా పడే శిక్షలు, దీనిని తాగడం వలన వసమాజంపై పడే ప్రబావం గురించి పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోఅధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో అర్థవీడు, బేస్తవారిపేట, సీఎస్‌ఉరం, దోర్నాల, గిద్దలూరు, కొమరోలు, మర్రిపూడి, మార్కాపురం, ముండ్లమూరు, ఉల్లచెరువు, రాచర్ల, తాళ్లూరు మండలాలలోని 134 మంది నాటుసారా తయారీని విడనారని ఆయన చెప్పారు. అర్హతను బట్టి వారికి సహాయం చేయడంతో పాటు సంక్షేమ పథకాల లబ్దిని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. వీరికి అవసరమైన ఆధార్, రేషన్‌కార్డు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డుమంజూరు, ఉద్యోగ కల్పనకు రిజిస్ట్రేషన్ ఈ సందర్భంగా చేస్తున్నట్లు ఆయన వివరించారు.

ఇతరులకు ఆదర్శంగా నిలవాలి - ఎస్పీ

ఎస్పీ మలిక గర్గ్ మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతమంటే నాటుసారా, అక్రమ మద్యమే గతంలో గుర్తుకు వచ్చేవని, నేడు ఆ పరిస్థితి మారిందని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ పరివర్తన కార్యక్రమాన్ని గత ఏప్రిల్ నుంచి చేపట్టినట్లు తెలిపారు. తయారీదారులను కేవలం శిక్షించడమే కాకుండా వారి ప్రవర్తనలో అసలైన పరివర్తన తీసుకురావడంపై దృష్టి పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ బాబురావు, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథ రావు, డ్వామా పీడీ శీనారెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్‌తోనే విద్యార్థుల సమస్యల పరిష్కారం

నియోజకవర్గ కన్వీనర్ పవన్ కుమార్

విశాలాంధ్ర-కనిగిరి : ఏఐఎస్ఎఫ్‌తోనే విద్యార్థుల సమస్యలు పరిష్కారం జరుగుతుందని ఏఐఎస్ఎఫ్ కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ పవన్ కుమార్ అన్నారు. మంగళవారం కనిగిరి జూనియర్ కళాశాల, ఆల్ఫా, గౌతం కళాశాలలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇ్రఫాస్, సురేష్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

టీఎన్ఎస్‌వీ మాజీ జిల్లా కార్యదర్శి పోకా నాయుడు

విశాలాంధ్ర-పామూరు : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లపై అసభ్యతో దూషించిన తోపుదుర్తి ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్‌వి మాజీ జిల్లా కార్యదర్శి పోకా నాయుడు డిమాండ్ చేశారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవస్థానం వద్ద ఉన్న పోకా క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పోకా నాయుడు మాట్లాడుతూ ఒక ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలను నాన అగచాట్లు పెడుతున్నా రన్నారు. ఓటేసిన పాపానికి ఇదేం కర్మ అంటూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

నేడు జిల్లాలో ఎంపీ మాగుంట పర్యటన

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నేడు, రేపు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నెల 30న ఎంపీ మాగుంట ఒంగోలులోని తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం ఒంగోలులో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అలాగే డిసెంబర్ ఒకటో తేదీన మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఉదయం ఎనిమిది గంటలకు తన కార్యాలయంలో సుబ్బరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. అనంతరం భాగ్యనగర్ నాలుగో లైన్లో ఆత్మకూరు బ్రహ్మయ్య ఏర్పాటుచేసిన మాగుంట సుబ్బరామిరెడ్డి చిత్రపటానికి పుష్పాలంకరణ చేస్తారు. అనంతరం అభిలాష్ సెంటర్లోని, రైల్వే స్టేషన్ రోడ్డులోని, అద్దంకి బస్టాండ్ సెంటర్లోని బాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. అంతకుముందుగా స్థానిక గాంధీ రోడ్ లో తాత ప్రసాద్ యూత్ ఫోర్సు, జయరాం సెంటర్లో కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుబ్బరామిరెడ్డి చిత్రపటాలకు పుష్పాలంకరణ చేస్తారు. అంతకుముందుగా కలెక్టరేట్ వద్ద నుండి జరిగే ఎయిడ్స్ ర్యాలీలో పాల్గొంటారు. ఉదయం 08.40 గంటలకు అభిలాష్ సెంటరులో నున్న సుబ్బరామన్న గారి విగ్రహానికి పుష్పమాలంకరణ. 08.50 గంటలకు రైల్వే స్టేషన్ రోడ్డులో నున్న సుబ్బరామన్న విగ్రహానికి పుష్పమాలంకరణ. 9 గంటలకు జయరాం హాలు సెంటరులో శ్రీ పసుపులేటి శ్రీనివాసరావు ఏర్పాటు చేయు సుబ్బరామన్న చిత్రపటానికి పుష్పమాలంకరణ. 09.15 గంటలకు గాంధీ రోడ్డులో శ్రీ తాతా ప్రసాదు యూత్ ఫోర్స్, జయరాం సెంటర్లో కే శ్రీనివాసరావు, పాత కూరగాయల మార్కెట్ సెంటరులో నిమ్మకాయల శ్రీనివాసరావు ఏర్పాటు చేయు సుబ్బరామన్న చిత్ర పటానికి పుష్ప మాలంకరణ చేస్తారు. అనంతరం పి.వి.ఆర్. మునిసిపల్ బాలుర హైస్కూల్ ఆవరణలో మాగుంట అభిమానులు, మాగుంట కుటుంబ సభ్యులు నిర్వహించు స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి 27వ సంస్మరణ సభ, అన్నదాన కార్యక్రమాలలో పాల్గొంటారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక శ్రీ మంజునాథ క్లినిక్ హాస్పిటల్లో ఆరవీటి ఫౌండేషన్ వశిష్ట వస్త్రకుల గోత్రనామ ఆర్యవైశ్య ఆరవీటి చారిటబుల్ ట్రస్ట్, నంద్యాల శాంతి రాం మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో అమరావతి న్యూస్ ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా అండ్ వాసవి ఫౌండేషన్ ప్రకాశం జిల్లా మరియు వాసవి వృద్ధాశ్రమం, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మరియు హిందూ ధర్మ రక్షా సమితి ప్రకాశం జిల్లా, కోనారెడ్డి సహకారంతో తర్లుపాడు మండలంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శుక్ల ఆపరేషన్ల వైద్య శిబిరంకు ముఖ్య అతిథులు ఆరవీటి ఫౌండేషన్ వెంకట చిరంజీవి గుప్త మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ తులసి స్వప్న చేతులమీదుగా ప్రారంభం చేశారు. సుమారు 54 మందికి కళ్లజోడు అవసరాన్ని గుర్తించి తెలియచేయడం జరిగింది అని 108 ఉచిత కంటి శుక్ల ఆపరేషన్ల వైద్య శిబిరం కన్వీనర్ ఆరవీటి ఫౌండేషన్ ఫౌండర్ ఆరవీటి వెంకట చిరంజీవి గుప్త తెలియచేశారు. నిరుపేద పేద మధ్యతరగతి కుటుంబం వారికి ఈ ఆపరేషన్లు ఎంతో మేలు చేస్తాయని తర్లుపాడులో చూయించుకోని వారు డిసెంబర్ 5వ తేదీ మార్కాపురానికి వచ్చి చూయించుకోవాలని తెలియచేశారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

ఒకరి మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మార్టూరు : ఎదురెదురుగా ప్రయాణిస్తున్న రెండు ద్విచక్ర వాహనదారులు ఒకరికి ఒకరు ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందగా మరో ఇరువురికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పూర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి పర్చూరు డిప్యూటీ డిఈఓ కార్యాలయానికి వెళ్లడం కోసం స్థానిక ఎంవి ఫౌండేషన్‌లో పనిచేసే జొన్నలగడ్డ ఆజాతో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. వీరి వాహనం ఎమ్మెల్యే పి క్వార్టర్స్ వద్దకు రాగా నాగరాజుపల్లి గ్రామానికి చెందిన జడశివ (30) స్వగ్రామానికి వెళ్తూ రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు రోడ్డు మీద పడి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల అప్రమత్తమై ముగ్గురిని మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. శివను పరీక్షిస్తున్న వైద్యులు పరీక్షిస్తున్న అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఆజాద్ను మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించగా ఉపాధ్యాయులు ఈ భారతిని చీరాల తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

నాగరాజుపల్లిలో యువకుడికి పాముకాటు

విశాలాంధ్ర-మార్టూరు : పొలంలో పశువులకు గడ్డి కోస్తున్న యువకుడు పాముకాటు గురైన సంఘటన మండలంలోని నాగరాజు పల్లెలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఎలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రానికి చెందిన రణధీర్ నాగరాజ్ పల్లిలోని ఓ డైరీ ఫామ్‌లో పని చేస్తున్నాడు. గేదెలకు గడ్డి కోసే క్రమంలో ఎడమ చేతికి పాముకాటు వేయటంతో భయంతో అరవడంతో చుట్టుపక్కల వారు మార్టూరు ప్రభుత్వ వైద్యశాల తరలించి చికిత్స చేస్తున్నట్లు తెలిపారు.

ప్రతి కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థులు ఉండాలి

విశాలాంధ్ర-చీరాల : యువతలో క్రమ శిక్షణ, నైతిక విలువలు లోపిస్తున్న సమయంలో ప్రతి కళాశాలలో ఎన్సిసి ఉండాల్సిన అవసరం ఉందని చీరాల ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి రవికుమార్ అన్నారు. ఎన్సిసి దినోత్సవ కార్యక్రమాల్లో బాగంగా ఎన్సిసి అధికారి హరీష్ అధ్వర్యంలో చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవికుమార్ మాట్లాడుతూ ఎన్సిసి విద్యార్థులు దేశానికి వెన్నుముక వంటివంటి వారన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్సిసి ఉండటమే అరుదైన విషయమైతే అందులో తమ విద్యార్థులు అద్భుతంగా రాణించటం హర్షనీయమన్నారు. తమ కళాశాలలో చదువుతో పాటు ఎన్సిసినీ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎన్సిసికి కేరాఫ్ అడ్రస్‌గా చీరాల ఇంజనీరింగ్ కళాశాలను తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.రవికుమార్ మాట్లాడుతూ ఇటీవల ఎన్‌సీసీలో సాధించిన విజయాలను వివరించారు. తమ విద్యార్థులు వివిధ క్యాంపుల్లో ప్రతిభ చూపటంతో పాటు అనేక బంగారు పతకాలు సాధించారని తెలిపారు. ఎన్సిసి విద్యార్థులు చేపట్టిన డ్రిల్లు తోపాటు వివిధ అంశాలు ఆకట్టుకున్నాయి. ఎన్సిసితో పాటు క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక, విద్యావేత్త చావ లక్ష్మీనారాయణ, పారిశ్రామిక వేత్తలు అడుసుమిల్లి జగదీష్ బాబు, విసాంబశివరావు, వాసుదేవరావు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ప్రతిభ చూపిన వారికి తమ పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు,సహాయ ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం

బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-అద్దంకి : రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా కార్యాచరణ చేస్తున్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు.మంగళవారం ఆయన అద్దంకి నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారి మేదరమెట్ల వద్ద నుండి సంతమాగులూరు వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుటకు అవకాశం ఉన్న ప్రదేశాలను సందర్శించారు.రోడ్డు ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాల వద్ద హెచ్చరిక బోర్డులు,స్పీడ్ బ్రేకర్స్,రేడియం స్టిక్కర్స్‌ను అతికించిన ఇసుకతో నింపిన డ్రమ్స్‌ను ఏర్పాటు చేయవలసినదిగా అధికారులను ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. రహదారి భద్రతకు పెద్దపీట వేసినట్లు, జిల్లాలో గుండా ప్రయాణిస్తున్న జాతీయ,రాష్ట్ర రహదారుల మీద రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని, ఇప్పటికే 25శాతం ప్రమాదాలను తగ్గించగలిగామని ఎస్పీ తెలిపారు.కార్యక్రమంలో ఎస్పీ వెంట బాపట్ల ఎస్‌డిపిఒ శ్రీనివాసరావు, డిఎస్పీ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ మురళికృష్ణ, అద్దంకి సిఐ రోశయ్య, అద్దంకి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజ మోహనరావు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి కాలనీలో ఓ యువకుడు మంగళవారం మధ్యాహ్నం ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన జరిగింది. వివరాల్లోకి కాశిరెడ్డికాలనీకి చెందిన వేముల శ్రీను (21) వివాహ కార్యక్రమాలకు కేటరింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. ఈ క్రమంలో కనిగిరి పట్టణానికి చెందిన ఓ వివాహిత మహిళ పరిచమయింది. ఆ పరిచయం కాస్తా వివాహేతర సంబంధంగా మారిన క్రమంలో వివాహిత వివాహం చేసుకోమని ఒత్తిడి చేయడం ప్రారంభించింది. శ్రీను తల్లిదండ్రులకి చెప్పి ఒప్పించలేక ఇటు పెండ్లి చేసుకోలేక ఒత్తిడికి లోనయ్యాడు. దీంతో శ్రీను ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటుండగా గమనించిన స్థానికులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

షర్మిల అరెస్ట్ అప్రజాస్వామ్యం

విశాలాంధ్ర-చీరాల : ప్రజాస్వామ్యంలో పౌరులకు నిరసన తెలిపే హక్కు ఉంటుందని నిరసన తెలిపినంత మాత్రాన అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని వైస్సార్‌టీపీ రాష్ట్ర కార్యదర్శి పరికూటి అమృతపాణి అన్నారు. మంగళవారం అమ్మ కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన నిరసన తెలిపినందుకు వైఎస్ షర్మిలను అరెస్ట్ చేయడం దుర్మార్గమని, రాజకీయాలలో ఎవరికి అధికారం శాశ్వతం కాదని అన్నారు.

జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి

- ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని సీతా నాగులవరం గ్రామపంచాయతీలోని గోరు గుంతలపాడు, సీతానగలవరం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా రెండవ రోజు కూడా అదే జోరుతో మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి కార్యక్రమం కొనసాగింది. ఎమ్మెల్యే గ్రామంలో లబ్ధి పొందిన ప్రతి లబ్ధిదారులను ప్రభుత్వం నుండి మంజూరైన సంక్షేమ ఫలాలను అడిగి తెలుసుకుంటున్నారు. దీంతో గ్రామంలోని ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే అర్జీలు సమర్పించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. పేద బలహీన వర్గాల అభివృద్ధి కోసమే జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు క ృషి చేస్తున్నాడాన్నారు. వైయస్సార్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న అసలు ఆరోపణలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సూ రెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డిలు, మండల వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఎస్ నరసింహులు, తహసిల్దార్ బి శ్రీనివాసులు, వెలుగు ఏపీఎం డి.పిచ్చయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ సర్పంచ్ తాడి కొండ అంజనేయులు, ఎంపీటీసీ సాలమ్మ, ఉప సర్పంచ్, మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు మంద కొండారెడ్డి, దేవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో

EP 431/2018 ARC 181/2015

M/s. Shriram City Union Finance Ltd., Chirala Branch
Rep. by It's Divisional Executive & GPA holder
Ongole Division, Prakasam (Dt.) .. D.H.
Vs
Jeedi Nagarjuna and '3' others - JDR's

2nd J.Dr. యొక్క ఆస్తుల వేలం ప్రకటన

పై నెంబరు గల E.P లో D.Hr E.P. బాకీని వసూలు నిమిత్తం E.P. షెడ్యూలు దాఖల స్థిరాస్తిని వేలమునకు తెచ్చియున్నారు. సదరు వేలం శ్రీ కోర్టు వారి ఎదుట తేది. 26.12.2022 న ఉదయం గం.10.30ని.లకు వేలం పాట జరుగును. కావున సదరు కోర్టులో జరుగు బహిరంగ వేలంలో యావన్మంది వేలంపాటలో పాల్గొని పాట పాడుకోవలసినదిగా పైకోర్టు వారి ఉత్తర్వుల మేరకు తెలియజేయడమైనది.

షెడ్యూలు :

ప్రకాశం జిల్లా, పొదిలి సబ్ రిజిస్ట్రేషన్, పొదిలి(మండలం),పొదిలి గ్రామంలో గల సర్వే నెం.858/1, 857/2, 857/3లలో ప్లాట్ నెం.9, 236 చ॥గ॥ల ఖాళీ స్థలంకు హద్దులు : **తూర్పు :** 20 అడుగుల వెడల్పు రాస్తా, **దక్షిణం** : అమ్మినవారి యొక్క మిగులు స్థలం మరియు షేక్ మస్తాన్ బీబీ యొక్క ప్లాట్ నెం.8 & 7ల స్థలం, **పడమర** : ఇరిగేషన్ కాలువ, **ఉత్తరం** : అమ్మినవారి యొక్క ప్లాట్ నెం.10 ఖాళీస్థలం.

D.Hr. Value : Rs.13,76,353-00
SRO Market Value : Rs.16,87,400-00
అమీనా విలువ : రూ.14,00,000-00
వేలం వాయిదా : తేది : 26.12.2022
ఫర్దర్ హియరింగ్ తేది : 02.01.2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
స్థలం : మార్కాపురం తేది : 29.11.2022

జటప్రోలు సుబ్బరామకృష్ణ శాస్త్రి, B.Sc., LLB
D.Hr. తరపు అడ్వకేటు
మార్కాపురం-523316. సెల్ : 98854 56270

జనరల్ నోటీసు

మహారాజశ్రీ ఆరవ అదనపు జిల్లా కోర్టు: మార్కాపురం

GWOP No: 11 / 2022

Between:

గంగి శెట్టి పద్మజ, W/o. Late శ్రీనివాస వెంకట సుబ్బారావు, Aged 40 years, హిందూ, R/o D.No: 8-91, పొట్టి శ్రీరాముల స్ట్రీట్, దర్శి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా - Petitioner

Minor Wards:

1. గంగి సెట్టి వెంకట నాగ మహాదేవ్, S/o late శ్రీనివాస వెంకట సుబ్బారావు, వయసు 15 years, దర్శి గ్రామం మరియు మండలం ప్రకాశం జిల్లా,
2. గంగి శెట్టి దివ్య తేజస్విని, D/o. late శ్రీనివాస వెంకట సుబ్బారావు, వయసు 14 years, దర్శి గ్రామం మరియు మండలం ప్రకాశం జిల్లా,

Vs

Nil - Respondents

పైన కేసు నందు వాది అయిన గంగి శెట్టి పద్మజ తన పిల్లలు అయిన 1.) గంగి శెట్టి వెంకట నాగ మహాదేవ్ మరియు 2.) గంగి శెట్టి దివ్య తెజేస్వని అను వారలు మైనర్లు అయినందున వారి తండ్రి అయిన శ్రీనివాస వెంకట సుబ్బారావు చనిపోయి నందున పిల్లలకు మరియు వారికి సంబంధించిన ఆస్తులకు గార్డియన్ గా డిక్లేర్ చేస్తూ మరియు వారి పోషణ కొరకు మైనర్ల పేరు మీద ఉన్నటువంటి క్రింద తెలిపిన షెడ్యూల్ ప్రాపర్టీ అమ్ముటకు పర్మిషన్ కొరకు మహారాజశ్రీ ఆరవ అదనపు జిల్లా కోర్టు, మార్కాపురం నందు పిటిషన్ దఖలు చేసియున్నారు యిందు విషయమై ఏవరికైనా అక్షేపణలు ఉన్న యెడల **తేది 19-12-2022** పై కోర్టులో **ఉదయం 10 గంటలకు** స్వయంగాకానీ, వకీలు ద్వారా కానీ హాజరై వారి అభ్యంతరములు తెలుపుకొనవచ్చును లేని యెడల సదరు విషయమై విచారించి తీర్మానం చేయుదురు. **షెడ్యూల్ :** ప్రకాశం జిల్లా దర్శి సబ్ రిజిస్ట్రార్, దర్శి గ్రామం మరియు మండలం సర్వే నెంబర్ 350/10 గల మెరకపూరలోని య.0-16 సెంట్లు ప్రస్తుతం దర్శి గ్రామంలో చేరిన D No. 1-121 గా ఉండి ప్రస్తుత D No.1-193 కు ఎదురుగా ఉండబడిన విస్తీర్ణం AC.0.04 సెంట్లు or 193.6 sq yards ఖాళీ స్థలమునకు హద్దులు **తూర్పు :** 8 లింకుల వెడల్పు గల బాట **దక్షిణం :** గంగి శెట్టి సుబ్బా రెడ్డి గారి ప్రహరి గోడ **పడమర :** 8 లింకుల వెడల్పు గల బాట **ఉత్తరం :** అద్దంకి రోడ్ నుండి అయ్యప్పస్వామి గుడికి పోవు బజార్

Y.VIJAY VARDHAN, ADVOCATE
MARKAPUR, 9966776653

పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ మలిక గర్గ్

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రంలోని స్థానిక తాడివారిపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ మలిక గర్గ్ మంగళవారం తనిఖీ చేశారు. ఆమె రాకను గమనించిన స్థానిక శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాల ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తర్లుపాడు మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి రామ సుబ్బారెడ్డిలు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కార్యదర్శులు, వాసవి క్లబ్, వనిత క్లబ్ మహిళలు ఎస్పీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. ముందుగా తాడివారిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి.ముక్కంటి ఎస్పీకి వందన స్వీకారం చేశారు. ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో 30 శాతం పోలీసులు కొరత ఉందని వాటిని ప్రభుత్వం త్వరలో భర్తీ చేస్తుందన్నారు. దొంగతనాలు, పేకాట, గుట్కా దారి దోపిడీలు, గుప్త నిధులు తదితరసమస్యలపై పాత్రికేయులు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వీటన్నిం టిపై పోలీస్ వర్గాలు అప్ర మత్తంగా ఉన్నాయని తెలిపింది. ఇటీవల జిల్లా పరిధిలోదొర్నాల, పెద్దారవీడు గ్రామా లలో నాటు సారా కాసి జీవిస్తు మరణించిన కుటుం బాలవారికి ప్రభుత్వ పరంగా వేరే ప్రత్యమ్నాయంగా మార్గాలను ఏర్పరిచేందుకు మార్కాపురంలో సమావేశానికి హాజరు కావలసి వచ్చింది అన్నారు. పోలీస్ స్టేషన్లో అన్ని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత తాడి వారి పల్లి సర్పంచ్ జె.జాన్ రత్నం తాడివరపల్లిలో ఔట్ పోస్టింగ్ పెట్టాలని అర్జీని సమర్పించారు, రైతు సంఘం నాయకుడు వై పాపిరెడ్డి రాత్రుల పూట గస్తీ ఏర్పాటు చేయాలని అర్జీని అందజేశారు.

ఎస్సై పులి రాజేష్‌ను అభినందించిన ఎస్పీ

విశాలాంధ్ర-పెద్దారవీడు : ఫోక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష పడటంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పెద్దారవీడు ఎస్సై రాజేష్, పోలీసులను సోమవారం ఎస్పీ మలిక గర్గ్ ప్రత్యేకంగా అభినందించారు. మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పెద్దారవీడు పోలీస్ స్టేషన్లో గతంలో కేసు నమోదయింది. ఈ మేరకు నిందితుడిని అరెస్టు చేసి న్యాయమూర్తి ముందు హాజరు పరచగా, నిందితుడికి 5 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.500 జరిమానా విధించారు.

ఇసుక లారీ స్వాధీనం - 25 వేలు జరిమానా

స్టేషన్ వద్ద ఉన్న ఇసుక లారీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పసుపుగల్లు వద్ద అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని ముండ్లమూరు ఎస్సై ఎస్ మల్లికార్జున రావు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. దర్శి అద్దంకి ప్రధాన రహదారిలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని పసుపు గళ్ళవద్ద పట్టుకొని తనిఖీలు నిర్వహించగా ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పట్టుకున్న లారీకి 25 వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్ఐ ఎస్ మల్లికార్జునరావు తెలిపారు.

రైతులకు పురుగులపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర-తాళ్లూరు : రైతులకు తాము పండించే పంటల్లో పైరుకు వ్యాధులు కలిగించే పురుగులపై అవగాహన కలిగి ఉండాలని లేనట్లయితే ఏదో ఒక మందును వాడుతూ ఉన్నట్లయితే నిర్వహణ ఖర్చులు పెరగడమే కాక దిగుబడి కూడా తగ్గుతుందని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు అన్నారు. తూర్పు గంగవరం గ్రామంలో క్షేత్ర పర్యటన సందర్భంగా మంగళవారం ఆయన మిరప పంట పొలాలను పరిశీలించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ మిరపలో సాధారణంగా నల్లి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. దీని సస్యరక్షణలో భాగంగా ఓమైటు, పెగాసిస్, పోలో, ఒబెరాన్, సల్ఫార్ తదితర మందులలో ఏదైనా ఒక దాన్ని ఉపయోగించి నల్లి నివారణ పొందవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా మిరపలో తెల్ల దోమ నివారణకు అజాడెక్టిన్, అడమైర్, ఫ్రైడ్, ఫేమ్ తదితర మందుల్లో దేన్నైనా ఒకదానిని పిచికారి చేసినట్లయితే తెల్ల దోమ నుండి నివారణ పొందవచ్చు అని ఆయన తెలిపారు. మిరప పైరులో పురుగులు, నల్లులు, దోమలు తదితర రోగ కీటకాలు ఉన్నట్లు అనుమానం వస్తే మొక్క క్రింద ఒక గుడ్డను పరచి చెట్టును కదిలించాలని దీనితో అవి క్రింద రాలుతాయని, తదుపరి సస్యరక్షణ చర్యలు చేపడితే పైరుకు రక్షణ కలుగుతుందని ఆయన సూచించారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సిహెచ్ పృధ్వీ, గౌతమి దంపతుల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని నూతలపాడులోని ఆశ్రయ వృద్ధాశ్రమంలో మంగళవారం వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అన్నదానం ఏర్పాటు చేశారు. ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మీలు వారికి శుభాకాంక్షలతో పాటు ధన్యవాదములు తెలిపారు. పెద్దలు పృధ్వీ, గౌతమిలకు దీవెనలు అందించారు.

వైభవంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు, నాగుల పాలెం, ఉప్పుటూరు పొలిమేరలో వేంచేసియున్న శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి 47వ వార్షిక జయంతి త్రయాహ్నిక కళ్యాణ మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. భక్తులు అధికంగా పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించారు. వైసీపీ ఇన్‌చార్జి రావి రామనాధంబాబు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు అసౌకర్యము కలుగకుండ ఏర్పాట్లు చేశారు.

వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కొమరోలు : వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్ఐ సుబ్బరాజు కోరారు. ఎస్ఐ సుబ్బరాజు మాట్లాడుతూ వాహనదారులు అప్ర మత్తంగా వ్యవహరిస్తూ వాహనాలు నడపాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. ఉదయం 8 గంటల వరకు పొగ మంచు విపరీతంగా కమ్మేస్తూ ఉండడంతో రహదారి కనిపించగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు జాగ్రత్త వహిస్తూ వాహనాలు నడపాలు అన్నారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు ఎట్టి పరిస్థితులలో నిలిపి ఉంచవద్దని తెలిపారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని అన్నారు.

పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని యూపీ స్కూల్ మల్లపాలెంను పుల్లలచెరువు మండల విద్యాశాఖ అధికారి బి.శామ్యూల్ జాన్ మంగళవారం సందర్శించడమైనది. నాడు నేడు పనుల్లో భాగంగా ఎసీఆర్ కట్టడంలో ఎందుకు ఆలస్యం అవుతుందని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు యొక్కవార్షిక ప్రణాళికలు, డైరీలు మరియు పాఠ్య ప్రణాళికలని పరిశీలించడం జరిగింది. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా నూతన మెనూ అమలు, మధ్యాహ్న భోజనంను పరిశీలించి కుకింగ్ ఏజెన్సీ వారికి తగు సూచనలు తెలియజేయడమైనది.

మంత్రి వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఉద్యోగులు అవసరమైతే ప్రభుత్వం కాళ్ల పట్టుకోవాలి అని రాష్ట్రంలోని లక్షలాది మంది ఉద్యోగులను ఉపాధ్యాయులను అవమానిస్తూ మాట్లాడిన విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సిఎస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జెఎస్ ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల పట్ల ఇంతటి చిన్నచూపు, వ్యతిరేకత ప్రదర్శించడం మానుకోవాలన్నారు.

రహదారికి మరమ్మతులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని వాగుమడుగు నుంచి గనివానిపాడుకు వెళ్లే రహదారి వాగుమడుగు గనివానిపాడుమధ్యలో బ్రిడ్జి వద్ద కోతకు గురైంది. దీంతో వాహన సోదరుల రాకపోకలకు

ఇబ్బందులకు గురి అవుతున్నారు. స్పందించిన గనివానిపాడు సర్పంచి లక్ష్మీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు. దీంతో బస్సు రాకపోకలకు ఇబ్బంది లేకుండా పోయిందని ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మార్కాపురం ఎల్ఐసి బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సా హక జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను ఆ శాఖ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ విశ్వేశ్వరరావు అంద జేశారు. సామాజిక సేవలో భాగంగా విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. జీవిత భీమా నేటి పరిస్థితుల్లో అందరికి అవసరమని అన్నారు. జీవిత భీమా ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అసిస్టెంట్ మేనేజర్ భాస్కర్ రావు, డెవెలప్మెంట్ అధికారులు చంద్రమౌళి, మురళికృష్ణ, సిబ్బంది మూర్తి, గురునాధం, కోటిరెడ్డి, రామదాసు, పుల్లారావు, గ్రామపెద్దలు జానకిరఘు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా మహేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దిశెట్టి తనయుడి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

మాజీ మంత్రి పేర్ని నానికి శుభలేఖను అందజేస్తున్న వైసీపీ నేతలు

విజయవాడ ఈస్ట్ వైసీపీ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌కు పెళ్లి కార్డును అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర మాజీ మంత్రి మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని (వెంకటరామయ్య) విజయవాడ ఈస్ట్ ఇన్చార్జి దేవినేని అవినాష్‌ను మంగళవారం కలిసి దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ తనయుని వివాహ ఆహ్వాన పత్రికను వారికి అందజేశారు. ముండ్లమూరు ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి. జడ్పిటిసి తాతపూడి మోసే రత్నం రాజు మండల వైకాపా యువ నాయకులు బైలడుగు కృష్ణ యాదవ్‌లు కలిసి వారికి వివాహ మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేసి వేడుకలకు హాజరుకావాలని కోరారు.

దివ్యాంగులకు అల్పాహారం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం పురస్కరించుకొని ఒంగోలు మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లో జరుపుతున్న ఆటలు పోటీలకు 200 మంది దివ్యాంగులకు సూర్య శ్రీ దివ్యాంగులు చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ బాష ఆధ్వర్యంలో ఇడ్లీ గారె పొంగలితో అల్పాహారం ఏర్పాటు చేయడం అయినది. ఏడి అర్చన మాట్లాడుతూ సూర్య శ్రీ ట్రస్టు గతంలో దివ్యాంగుల ఆటలు పోటీలకు భోజనం ఏర్పాటు చేశారని మానవత్వంతో ఈరోజు జరిగే దివ్యాంగుల ఆటలు పోటీల్లో పాల్గొనే వారికి రెండు వందల మందికి పైగా అల్పాహారం ఏర్పాటు చేశారని చెప్పారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం సందర్భంగా జరుగుతున్న ఆటల పోటీల్లో పాల్గొన్న దివ్యాంగులకు అండగా ఉండి వారికి కడుపు నింపిన సూర్య శ్రీ ట్రస్ట్ వారిని అభినందించారు. సర్దార్ భాష మాట్లాడుతూ దివ్యాంగులకు ఏ అవసరం వచ్చిన మా ట్రస్టు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల శ్రీనివాసరావు. మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్. కృష్ణారెడ్డి సూర్యశ్రీ ట్రస్ట్‌లో ఉండే దివ్యాంగులు పాల్గొన్నారు.

ఓపెన్ స్టేట్ లెవెల్ టైక్వాండో చాంపియన్ షిప్ పోటీలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఓపెన్ స్టేట్ లెవెల్ టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు కర్నూలు జిల్లా నంద్యాల ఆర్.కె. పీజీ కాలేజ్ నందు ఈ నెల 25 నుండి 27 వరకు పోటీలు జరిగాయి. ఈ పోటీలో 13 జిల్లాల నుండి 700 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలోని రాక్వెల్ పబ్లిక్ స్కూల్ నుండి 24 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలో ఖుషి చర్విత, సాధ్విక, గోదా వర్ణిక, ఫజల్‌లు 4 గోల్డ్ మెడల్స్ సాధించగా, ప్రదీక్షిత, తెరిసా భాను, సంతోషి, కీర్తిక, హిమ వర్షిని, జహీర్, అవనీష్‌లు 7 సిల్వర్ మెడల్స్ సాధించారు. జ్ఞాపిక, రామ్ భరత్, సోహిత్, అఫ్నాన్‌లు 4 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ నంద్యాల డి.ఎస్.పి చంద్రశేఖర్ గారు విద్యార్థులకు మెడల్స్ బహుకరించారు. విద్యార్థులు సాధించిన ఘన విజయానికి స్కూల్ యాజమాన్యం డైరెక్టర్ వెన్న నాగార్జునరెడ్డి, ప్రిన్సిపల్ కిరన్మయి అభినందించారు.

సుబ్రహ్మణ్య స్వామి షష్టి మహోత్సవం

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణ శివారులో వెలిసిన గ్రామదేవత శ్రీ అల్లారిపోలేరమ్మ దేవస్థానం అర్చకులు దేవులపల్లి పవన్ కుమార్ శర్మ ముందుగా పోలేరమ్మ అమ్మవారికి ప్రాతఃకాల అర్చనలు అభిషేకాలు నిర్వహించి తదుపరి అశ్వర్థ నారాయణ వృక్షం కింద వెలసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సుబ్రమణ్య స్వామి వారికి స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం విశేష ద్రవ్యాలతో స్వామివారికి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు అష్టోత్ర సహస్రనామార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి ఆలయ సిబ్బంది వెన్న శ్రీధర్‌రెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు అధిక భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు.

పంట పొలాల్లో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

విశాలాంధ్ర-అద్దంకి : మండలంలోని వేలమూరిపాడు గ్రామంలో రైతుల విద్యుత్ మోటార్ల కోసం వేసిన త్రీఫేస్ కరెంట్ స్తంభాలు ఒరిగి పూర్తిగా పడిపోయే దశకు చేరుకున్నాయి. గ్రామానిక చెందిన రైతులు విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా సమస్యకు పరిష్కారం చూపడంలేదని రైతులు వాపోతున్నారు. వందలాది మంది రైతులు, రైతు కూలీలు పంట పొలాల్లో పనిచేస్తూ ఉన్నప్పుడు ఏదైనా తుఫాను విపత్తు వచ్చి పెనుగాలులు వీచి గాలులకు స్తంభాలు నేలకొరిగితే పంట నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా జరిగే ప్రమాదం పొంచి ఉంది.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఇదిఒక నిదర్శనం. ఇప్పటికైనా స్థానిక విద్యుత్ శాఖ అధికారులు స్పందించి నేలకొరుగుతున్న విద్యుత్ స్తంభాలను సరిచేసి గ్రామ రైతుల సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

'కావలి' వైసీపీ పరిశీలకులుగా కదిరి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్ర వైఎస్సార్ సీపిలో సంభవించిన రాజకీయ పరిణామాలలో అనేక మార్పులు, చేర్పులు చోటు చేసుకున్నాయి. ఇందులో భాగంగా కనిగిరి నియోజకవర్గానికి చెందిన మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర వైఎస్సార్ సీపి నాయకులు కదిరి బాబురావుకు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గ వైఎస్సార్ సీపి పరిశీలకులుగా నియమిస్తూచ వైఎస్సార్‌సీపి వ్యవస్థాపకులు, సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీ పరమైన ఆదేశాలు జారీ చేసారు. కనిగిరి శాసనసభ్యునిగా అపార అనుభవం గడించిన కదిరి బాబురావు సీఎం జగన్మోహన్‌రెడ్డి నాయకత్వం పట్ల ఎంతో విశ్వాసం కలిగి ఉన్న నేపథ్యంలో కదిరికి నూతన బాధ్యతలు కేటాయిస్తూ జగన్మోహన్రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అంతేగాక కదిరి బాబురావు వియ్యంకుడు శాసనమండలి సభ్యులు సి.రామచంద్రయ్య రాష్ట్ర వైఎస్సార్‌సీపి ప్రధాన కార్య దర్శిగా ఉంటూ క్రియాశీలక పాత్రను పోషిస్తున్నారు. అంతే కాకుండా కదిరి బాబురావు రాష్ట్రంలో బలిజ సామజిక వర్గంలో ప్రముఖునిగా ఉంటున్న నేపథ్యంలో కావలి నియోజకవర్గానికి బాబురావు సరైన వ్యక్తిగా అధిష్టానం గుర్తించి ఈమేరకు ఆయనను ఎంపిక చేయడం జరిగినట్లు వైఎస్సార్ సీపీ రాజకీయ వర్గాల ద్వారా తెలిసింది. తనకు బాధ్యతాయుతమైన పదవిలో సీఎం జగన్మోహన్రెడ్డి నియమించ డంతో పార్టీలో గుర్తింపు, బాధ్యతలు మరింత పెరిగాయని మాజీ ఎమ్మెల్యే, కావలి నియోజకవర్గ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాను సారం తన బాధ్యతలను నిర్వహిస్తూ భవిష్యత్‌లో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపి విజయానికి సరైన నిర్ణయాలతో పాటు కావలి నియోజకవర్గానికి సంబంధించి సమగ్రమైన విశ్లేషణలతో కూడిన నివేదికను అధిష్టానానికి సమర్పిస్తానని అన్నారు. ఇదిలా ఉండగా కనిగిరి నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డిని చిత్తూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులుగా నియమిస్తూ సీఎం జగన్మోహన్రెడ్డి ఆదేశాలు జారీ చేసారు. కనిగిరి నియోజకవర్గానికి చెందిన కదిరి బాబురావు, చింతల చెరువు సత్యనారాయణరెడ్డిలకు పరిశీలకులుగా అవకాశం కల్పించడం విశేషం.

మొక్కలు నాటి పరిరక్షించాలి

- ఆర్డీవో కిదారి సందీప్ కుమార్

విశాలాంధ్ర-పామూరు : మొక్కలు నాటి పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కనిగిరి ఆర్డీఓ కిదారి సందీప్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు ఎస్‌కె నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆర్డీఓ కిదారి సందీప్ కుమార్ మాట్లాడుతూ జగనన్న పచ్చతోరణం ఆకుపచ్చని ఆంధ్రావని మన లక్ష్యం అని అన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటుదాం పచ్చని పుడమిని భావి తరాలకు అందిధాం అన్నారు. దట్టమైన అడవులను సైతం స్మగ్లర్లు నరికించి కలపను అమ్మడం ద్వారా అడవులు అంత మవుతున్నాయని అన్నారు. తద్వారా వాతావరణం సమతుల్యత దెబ్బ తింటుందని అన్నారు. స్వయంకృషి సేవాసంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో,ప్రభుత్వ కార్యాలయాలల్లో మొక్కలు నాటడం, బాలల హక్కులు, బాల్యవివాహలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గొప్పవిషయమని నాయబ్ రసూల్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైసర్ దేవకృపావరం, విఆర్‌ఓలు, రఫీ, ఖాజా రఫీ, పురుషోత్తమ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఓటు కీలకం

- ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుసేన్‌రెడ్డి



విశాలాంధ్ర-పామూరు : రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమే అని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుసేన్‌రెడ్డి చెప్పారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఓటర్స్ జాబితాను ఆమె పరిశీలించారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు తూర్పు రాయలసీమ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నేటి శ్యాం ప్రసాద్‌రెడ్డికి వైకాపా మద్దతు ప్రకటించడంతో మండల వ్యాప్తంగా పట్టభద్రుల ఓటు నమోదుపై పార్టీ కార్యకర్తలు గత నెల రోజులుగా కష్టపడుతున్నారని ఆమె తెలిపారు. ప్రభుత్వం ఓటు నమోదు గడువు తేదీని డిసెంబర్ 9వ తేదీ వరకు పొడిగించడం తో ఇప్పటి వరకు ఓటు నమోదు చేయించుకోని వారు వెంటనే నమోదు చేయించుకునేందుకు ముందుకు రావాలని ఎంపీపీ గంగాసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి. పిలుపునిచ్చారు. ఈ అంశంపై నాయకులతో ఆమె చర్చించారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గట్ల విజయ్ భాస్కర్ రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, వేముల రాంబాబు, మన్నేపల్లి విజయ్ శేఖర్ పాల్గొన్నారు.

అమరులైన మహనీయులకు నివాళులు

విశాలాంధ్ర-కొరిశపాడు : మండలంలోని రావినూతల గ్రామంలోని దాసరి అంకమ్మ సంస్మరణ దినం సందర్భంగా ముందుగా ఎర్రజెండాను ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. శ్రామిక కార్మిక కర్షక పీడిత విముక్త జాతులను ఐక్యపరిచి చైతన్యం పోరాట సంకల్పం ప్రజలకు అండగా ఉండి అసువులు బాసిన పోరాట సంకల్ప యోధులు అయిన అమరులకు జోహార్లు తెలుపుతూ నివాళులర్పించారు. కార్యక్రమం సమన్వయకర్త చావలి సుధాకర్‌రావు, ఆవిష్కరణ సుత్తి కొడవలి ఎర్రజెండా ఆవిష్కరణ కామ్రేడ్ గుదికొండ అంజిరెడ్డి కామ్రేడ్ గాలి సంగీతరావు, కామ్రేడ్ రోశయ్య కామ్రేడ్ వీరయ్య కామ్రేడ్ హరిబాబు కామ్రేడ్ నీలాంబరం నాతాని హనుమంతరావు పౌర సమాజం గుమ్మళ్ల నరసింహారావు నాయకులు ప్రజాస్వామ్యవాది సుబ్రహ్మణ్యం, బాబు, అడ్వకేట్ రాయని కేశవరావు కామ్రేడ్ భీమవరపు సుబ్బారావు, విప్లవ గీతాల ఆలాపన కామ్రేడ్ హనుమంతరావు బృందం పాల్గొన్నారు.

ఆర్‌బీకేల ద్వారా నాణ్యమైన విత్తనాలు

- ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ సుబ్బయ్య

విశాలాంధ్ర-జెపంగులూరు : రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలను అందిస్తున్నట్లు ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ జి.సుబ్బయ్య తెలిపారు. మంగళవారం పంగులూరులోని రైతు భరోసా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఏపీ సీడ్స్ ద్వారా రైతులకు అందించే విత్తనాలు అత్యంత విలువైనవని, మూల విత్తనాలను రైతులకు అందించామని అన్నారు. రైతులు సాగు చేసి పండించిన తర్వాత మరల వారి దగ్గర నుంచి విత్తనాలు సేకరించి కల్తీ లేని, నాణ్యమైన, విత్తనాలను తాము సరఫరా చేసినట్లు చెప్పారు. మొక్కజొన్నలో అడ్వెంట, నూజివీడు, పయనీర్, కావేరి, గంగా కావేరి, బెయిరు, మొదలైన కంపెనీలకు చెందిన విత్తనాలను సరఫరా చేస్తున్నామని అన్నారు. ఇటీవల కాలంలో పంగులూరు మండలానికి పంపిన కొన్ని రకాల విత్తనాలు ఇక్కడ ఆర్‌బికె కేంద్రాల్లో అమ్ముడుపోక రిటర్న్ చేసినందుకు ఆర్బికే సిబ్బందిపై సుబ్బయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మండలానికి 39 క్వింటాళ్ల జిలుగులు పంపిస్తే, 15 క్వింటాళ్లు మాత్రమే అమ్మరని మిగిలినవి తిరిగి పంపారు అని చెప్పారు. జనములు 21 క్వింటాళ్ల పంపిస్తే, కేవలం 650 కేజీలు మాత్రమే అమ్మేరని, పిల్లి పెసర 37 క్వింటాళ్ల పంపిస్తే, 17 క్వింటాళ్ల మాత్రమే అమ్మారని చెప్పారు. 69 క్వింటాళ్ల మినుములు పంపిస్తే, మొత్తం అమ్మారని, శనగలు జై జై 12 రకం 75 క్వింటాళ్లు, కాక్ 2 రకం 65 క్వింటాళ్లు పంపామని చెప్పారు.

ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండండి

ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-సంతమాగులూరు : మండలంలోని అద్దంకి నార్కెట్‌పల్లి హైవేలోని మేదరమెట్ల, అద్దంకి, సంతమాగులూరు పరిధిలోని అద్దంకి నార్కెట్‌పల్లి హైవేపై తరచూ ప్రమాదాలపై జరుగుతుండటంపై బాపట్ల ఎస్పీ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని డివైడర్స్ దగ్గర వాహనాలను నిర్ణీత వేగములో వెళ్లే విధంగా తగు చర్యలు తీసుకోవాలని నామ్స్ హైవే వారికి సూచనలు చేయాలని సంతమాగులూరు సీఐ రామకృష్ణ, ఎస్సై నాగ శివారెడ్డిలకు తెలిపారు. ప్రజలు కూడా వాహనాలపై వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని హై స్పీడ్ తగ్గించి హెల్మెట్స్‌ను ధరించి ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాల్లో నడిపే విధంగా చూసుకున్నట్లయితే ప్రమాదాలను అరికట్టవచ్చని అదేవిధంగా ప్రమాదాలు జరిగితే తమ కుటుంబాలు తమను చూసుకొని ఉంటాయని వారికి ఆదుకునే విధంగా మనం జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

చింతలచెరువు ఆర్థికసాయం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం ఏరువారిపల్లి గ్రామానికి చెందిన జి.రమేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తన రెండు కాళ్లు పోగొట్టుకొని కుటుంబ జీవనోపాధి ఆర్థికంగా ఇబ్బందులు తరుణంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మంగళవారం ఏరువారి పల్లి గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆరోగ్యం పరిస్థితి తెలుసుకొని కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ.15వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి సహాయం అదేవిధంగా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి. వెంకటయ్య, వైసీపీ నాయకులు వి. బ్రహ్మారెడ్డి, ఎంపీటీసీ రమణారెడ్డి, మూలె గోపాల్ రెడ్డి, వెంకట్రావు, మన్నం నాగయ్య, సంగు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుప్పం ప్రసాద్‌కి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్‌కు ఆర్యవైశ్య మరియు వాసవి క్లబ్ నాయకులు మంగళవారం కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఒంగోలులోని ఆయన నివాసానికి వెళ్లి ఆయనకు పూల మాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిఎస్ ప్రసాద్‌రావు జి.శరత్‌బాబు జి.ఎల్ ప్రసాదరావు, జి బదరీనారాయణ, సిహెచ్ శ్రీనివాసరావు, పి శ్రీనివాసరావు, ఎస్ సుబ్బారావు ఉన్నారు.

శ్రీ లక్ష్మి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-దుర్గి : అడిగొప్పుల శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీఅమ్మ వారి సన్నిధికి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రహ్మణ కేశఖండనశాల జేఏసీ అధ్యక్షుడు గుంటుపల్లి రామదాసు మంగళవారం విచ్చేశారు. ఆలయ అర్చకులు విజయ్ కుమార్ వేదమంత్రాలతో ఆశీర్వదించి శ్రీ లక్ష్మీ అమ్మ వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి తమ మొక్కుబడులను చెల్లించుకొని తీర్థప్రసాదా లను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం నాయి బ్రహ్మణ సోదరులు రామదాసును కేశనఖండశాలకు ఆహ్వానించారు. కేశఖండనశాల అధ్యక్షుడు మాచర్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్య క్షుడు ముటుకూరి నాగరాజు వారి సమస్యలను రామదాసు దృష్టికి తెచ్చారు. కార్యనిర్వాహణాధికారి శ్రీ గిరిరాజ్ నరసింహబాబుతో త్వరలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏజీఎల్ నారాయణ, జేఏసీ సభ్యులు దూపాటి శ్రీనివాసరావు, ముటుకూరి కోటేశ్వరరావు, మాచర్ల కొండలు పాల్గొన్నారు.

మేధావులు మౌనం వీడి ప్రశ్నించాలి

విశాలాంధ్ర-మాచర్ల: ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మేధావులు మౌనం వీడి ప్రశ్నించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ వై.రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా నియోజక వర్గంలో పలు గ్రామాలలో అధికార పార్టీ ఆగడాలు అధికమయ్యాయన్నారు. జరుగుతున్న పరిణామాలపై మేధావులు, ప్రజలు ప్రశ్నించాలన్నారు. నష్టం జరిగింది మనకు కాదుగా అనుకుంటే భవిష్యత్తులో ప్రజాస్వామ్యం ఖూనీ కావడం ఖాయమన్నారు. అందరూ సమిష్టిగా పోరాడితేనే సమస్యల పరిష్కారం సాధ్యపడుతుందన్నారు. సమావేశంలో డీసీసీ కార్యదర్శి జివి.సత్యనారాయణ, గాదె పుల్లారెడ్డి, వంగవీటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-నూజెండ్ల: మండల వీఆర్వోల సంఘం నూతన కార్య వర్గం ఎన్నిక మంగళవారం మండల కేంద్రం నూజెండ్లలో ఏకగ్రీవంగా జరిగింది. ఈ మేరకు సంఘం అధ్యక్షులుగా నర్రా బాల్ రమేష్, ఉపాధ్యక్షులుగా షేక్ మీరావలి, కార్యదర్శిగా దేవరకొండ యోగయ్య, సంయుక్త కార్యదర్శిగా జొన్నకూటి ఆనంద్ కోశాధికారిగా నల్లదిమ్మ పద్మ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీని తహశీల్దారు మధుబాబు, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, ఆర్ఐ, కార్యాలయ సిబ్బంది పలువురు అభినందనలు తెలియజేశారు.

జగనన్న విద్యాదీవెన విద్యార్థులకు వరం

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : పేద విద్యార్థుల పాలిట జగనన్న విద్యాదీవెన పథకం వరమని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకర రావు అన్నారు. ఈ నెల 30న విద్యార్థుల తల్లుల ఖతాల్లో విద్యాదీవెన ట్యూషన్ ఫీజు కోసం నిధులు జమ చేయనున్నట్టు తెలిపారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి స్వయంగా బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తారన్నారు. పెదకూరపాడు నియోజకవర్గానికి సంబంధించి రూ.3.58 కోట్లు, 4,786 మంది తల్లుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. మొత్తం 5,324 మంది విద్యార్థులకు విద్యాదీవెన పథకం ద్వారా జమ అవుతాయని చెప్పారు. సీఎం జగన్ అందిస్తున్న విద్యాదీవెన పథకాన్ని ఉపయోగించుకొని అందరూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.

ప్రతీ గడపలో అపూర్వ ఆదరణ

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-గిద్దలూరు : గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటిస్తున్న ప్రాంతాల్లో వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ప్రజల నుండి అపూర్వ ఆదరణ లభిస్తుందని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. మంగళవారం గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని ఏబీఎమ్ పాలెం -2వ సచివాలయం పరిధిలోని 3, 4 వార్డుల్లోని యాదవ బజార్, అగ్రికల్చర్ ఆఫీస్ లైన్, దూదేకుల బజార్, ప్రశాంతి నగర్, షాలోం స్కూల్ రోడ్, టౌన్ బాప్టిస్ట్ చర్చి ఏరియాలలో మరియు గిద్దలూరు మండలం తంబళ్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన 71వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఎమ్మెల్యే అన్నా వార్డులోని, గ్రామంలోని ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించడంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న మాకు, ముఖ్య మంత్రి జగనన్నకి తమ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రజలు దీవిస్తున్నారన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి వై.ఎస్.జగనన్న తార తమ్యాలు లేకుండా కుల మతాలు, పార్టీల కతీతంగా ప్రతి గడపలో అర్హులందరికీ వాలంటీర్ల ద్వారా పథకాలు అందుతున్నా యన్నారు. మూడేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించాలని ప్రజలను కోరారు. ముందుగా ఎమ్మెల్యే అన్నాను పలువురు నాయకులు, కౌన్సిలర్లు, వార్డు ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నేతలు, నగర పంచాయతీ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాందేవ్ బాబాను అరెస్టు చేయాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

రామ్ దేవ్ బాబా చిత్రపటాన్ని దగ్ధం చేస్తున్న ఐద్వా మహిళలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాందేవ్ బాబాను అరెస్టు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. రాందేవ్ బాబా వ్యాఖ్యలకు నిరసనగా స్థానిక బస్టాండ్ నందు మంగళవారం రాందేవ్ బాబా చిత్రపటాన్ని దగ్ధం చేసి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ స్త్రీలను దేవతలుగా పూజించే దేశమని ఒకపక్క నీతి వాక్యాలు పలుకుతూ మరోపక్క స్త్రీల వస్త్రధారణ పట్ల వ్యాఖ్యలు చేయడం స్త్రీలను అవమానించడమేనన్నారు. ఇటీవల గరికపాటి నరసింహారావు స్త్రీల వేషధారణ గురించి అసభ్యకర వ్యాఖ్యలు చేశారని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఈ ప్రబుద్ధులను నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి నెరుసుల మాలతి నాయకులు కే బుజ్జి, కే సుజాత, అంకమ్మ, టి.నరసమ్మ, కే శేషమ్మ, వై.నాగలక్ష్మి, వై ధనమ్మ, కే విజయమ్మ, కే అంకమ్మ, కే అంజలి, కే అంజమ్మ పాల్గొన్నారు.

పెంచిన కూలి రేట్ల జీఓ విడుదల చేయాలి..

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : పౌరసరఫ రాల సంస్థ హమాలీలకు పెంచిన కూల్ రేట్ల జీవో విడుదల చేయాలని ఈ నెల 29వ తేదీ నుంచి పనికి బంద్‌లో పిలుపులో భాగంగా పెదకూరపాడు నియో జకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో గొడౌన్ వద్ద మంగళవారం ఏఐటీయూసీ హమాలీల ఆధ్వర్యంలో వినూత్న రీతిలో ఒంటి కాలుపై నిరసన వ్యక్తం చేశారు. నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ముఠా కార్మికుల కూలి రేట్లు పెంపుదల ఒప్పందం పూర్తిచేసిన కార్పొరేషన్ అధికారులు ఇప్పటివరకు రేట్లు అమలు చేయకుండా కాల యాపన చేస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా 2021 డిసెంబర్‌తో కూలీ రేట్లు ఒప్పందం పూర్తయిందని 2022 జనవరి 1వ తేదీ నుంచి రూ.22 రూ.25. వరకు పెంచిన కార్పొరేషన్ అధికారులు దాని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. పట్టణ సీపీఐ కార్యదర్శి పరగటి రాజు మాట్లాడుతూ జీఓ విడుదల చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా శ్రమించిన కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదని అన్నారు. పెదకూరపాడు మండల ఏఐటీయూసీ హమాలీల సంఘం నాయకులు తేలా ప్రసాదు మాట్లాడుతూ జిల్లా ఏఐటీయూసీ పిలుపుమేరకు దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సుధాకర్, రాజారావు, ఏడుకొండలు, సాంబశివరావు, పురుషోత్తం, ప్రభుదాస్, అనిల్, పొత్తూరి నాగేశ్వరరావు, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమౌతున్న క్రైస్తవ ఆస్తులను కాపాడాలి

విశాలాంధ్ర-వినుకొండ : పట్టణంలో అన్యాక్రాంతమవుతున్న క్రైస్తవ ఆస్తులను కాపాడాలని కోరుతూ క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ అభివృద్ధి కమిటీ సమితి ఆధ్వర్యంలో అభివృద్ధి కమిటీ సభ్యులు, ఇమ్మానియేలు బాప్టిస్టు చర్చి సంఘ పెద్దలు నిరసన తెలియజేస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు బేతం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ వినుకొండ పట్టణంలో అమెరికన్ బాప్టిస్టు ఫారెన్ మిషన్ సొసైటీకి చెందిన విలువైన ఆస్తులు పట్టణ ప్రధాన కూడళ్లలో ఉన్నాయని, 70యేళ్ల క్రితం ప్రారంభమైన ఏబీఎం పాఠశాలకు చెందిన స్థలాన్ని కొందరు భూకబ్జాదారులు అమ్ముకోవడం వలన పాఠశాల మూతపడిందని తెలిపారు. అలాగే కొందరు స్వార్థపరులు వారి ఆర్థిక అవసరాల కోసం పట్టణంలో ఉన్న క్రైస్తవ ఆస్తులన్నింటినీ తక్కువ ధరలకు వారికి ఎలాంటి హక్కు లేకపోయినా నకిలీ పత్రాలు సృష్టించి అమ్మారని అన్నారు. ఉమెన్స్ బంగళా, ఏబీఎం స్కూల్, హెల్త్ సెంటర్‌లకు సంబంధించిన స్థలాలను రియల్‌ఎస్టేట్ మాఫియా, భూకబ్జాదారులు తప్పుడు దస్తావేజులు సృష్టించి అమ్మారన్నారు. అలాగే అక్రమ కట్టడాలను సైతం నిర్మించి క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. చర్చి ఆస్తులను తిరిగి ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇందుకు కారకులైన చిలకల జాన్ సుందర్రావు, గోరంట్ల వాసుదేవ మూర్తి, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. సంఘ అధ్యక్షులు బేతం శ్యాంప్రసాద్, కార్యదర్శి పందుల ఫిలిప్, గాబ్రెల్ మోజెస్, చాట్ల రామయ్య, గద్దల వరప్రసాద్, ప్రేమ్‌నాథ్, ప్రకాష్ పులిగుజ్జు ప్రసాద్, బేతం గాబ్రియల్, గుండాల స్వేనోము, సురభి జోసెఫ్ కుమార్, కాలేబ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్త కూలీ రేట్ల జీవో విడుదల చేయాలి: శ్యామ్యూల్

విశాలాంధ్ర - బాపట్ల : పౌర సరఫరా ముఠా కార్మికు లకు పెంచిన కొత్త కూలీ రేట్ల జీవో వెంటనే విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర పిలుపు మేరకు బాపట్లలో పౌరసరఫరాల శాఖ గిడ్డంగి వద్ద ముఠా వర్కర్స్ బాపట్ల ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ పౌర సరఫరా ముఠా కార్మికులకు క్వింటాకు రూ.22 నుంచి రూ.25కు పౌర సరఫరాల శాఖ అంగీకరించారన్నారు. పెంచిన రేట్లు ప్రకారం జీవో విడుదల చేసి జనవరి 2022 నుండి అరియర్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. సొంత గోడౌన్ లేని ప్రదేశాలలో స్థలాలు తీసుకొని ప్రభుత్వమే గోడౌన్‌లు నిర్మించాలని కోరుతున్నామన్నారు. గత కార్మికుడు వద్ద పీఎఫ్ రికవరీ చేస్తున్నప్పటికీ ఆ కార్మికుడు ఖాతాలో పీఎఫ్ ఎంత ఉన్నదో తెలుసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రతి ఏడాది పీఎఫ్ స్లిప్పులు కార్మికుడికి ఇవ్వాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలో ముఠా కార్మికులకు దసరా బోనస్, స్వీట్ కానుకలు ఇవ్వలేదన్నారు. ఏడాది పైబడి పని చేస్తున్న ముఠా కార్మికులందరికీ దసరా బోనస్ స్వీట్లు ఇవ్వాలని గతంలో ఉన్న సర్క్యులర్‌ను అమలు చేయాలన్నారు. ఈ నిరసనలో బాపట్ల సివిల్ సప్లై ముఠా నాయకులు శ్రీనివాసరావు, జిల్లా సీపీఐ నాయకులు జేబీ శ్రీధర్, ఏఐటీయూసీ నాయకులు జేబీ శ్రీధర్, షేక్ కరముల్లా తదితరులున్నారు.

చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి కళాకారులను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు జిల్లాతో పాటు పల్నాడు, బాపట్ల, కృష్ణ జిల్లాల ప్రజలు చేనేత వస్త్ర ప్రదర్శనను సందర్శించి, వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత పరిశ్రమ ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత తెలిపారు. మంగళవారం స్థానిక రాజాగారితోటలోని టీటీడీ కల్యాణ మండపంలో రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన 2022ను కలెక్టర్ వేణు గోపాల్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, శాసన మండలి ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, సంయుక్త కలెక్టర్ రాజ కుమారితో కలిసి ప్రారంభించారు. పదర్శన స్టాల్స్‌లో చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కె.సునీత మాట్లాడుతూ కార్మికుల జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చేనేత వస్త్ర ప్రదర్శనలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని చేనేత వస్త్ర ఉత్పత్తులతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రసిద్ధ చేనేత వస్త్రాలతో 61 స్టాల్స్ ఏర్పాటు చేశారన్నారు. ధర్మవరం, వెంకటగిరి, ఫణిదం, పుత్తూరు, చీరాల, ఉప్పాడ, బొబ్బిలి కాటన్, సిల్క్ సాదా జరీ చీరలు, మంగళగిరి డ్రెస్ మెటీరియల్స్, కార్పెట్లు, లుంగీలు, పొందూరు షర్ట్స్, తెలంగాణ మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి వివిధ రకాలైన చేనేత వస్త్రాలను తక్కువ ధరకే అందు బాటులో ఉంచారని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలను కొను గోలు చేసి కళాకారులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కృష్ణ, బలిజ, పూసల కార్పొరేషన్ చైర్ పర్సన్ భవానీ, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవళ్ళ రేవతి, చేనేత, జౌళి శాఖ సంయుక్త సంచాలకులు నాగేశ్వర రావు, ప్రాంతీయ సంచాలకులు నాగేశ్వరరావు, ఎన్‌హెచ్‌డీసీ రీజనల్ మేనేజర్ సకోడియా, వీవర్స్ సర్వీస్ సెంటరు ఉప సంచాలకులు టీఎస్ఎన్ రెడ్డి, టెక్స్ టైల్స్ కమిటీ ఏడీ హరిబాబు, జిల్లా చేనేత మరియు జౌళి శాఖ ఏడీ వనజ, ప్రతినిధులు పాల్గొన్నారు.

వెండింగ్ పాలసీ అమలుకు చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలో వీధి వ్యాపారులను గుర్తించి, వారికి సమగ్ర విధానం అమలు చేస్తూ వెండింగ్ పాలసి అమలుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం కమిషనర్ చాంబర్‌లో పట్టణ ప్రణాళిక అధికారులు, మెప్మా సిబ్బంది, ట్రాఫిక్ పోలీ సులు, వెండింగ్ కమిటి సభ్యులతో గుంటూరు నగర వెండింగ్ కమిటి సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ఎటువంటి సమ స్యలు లేకుండా సమగ్ర విధానం తీసుకురానున్నా మని తెలిపారు. ఇప్పటివరకు నగరంలో సుమారు 4800 మంది వీధి వ్యాపారులను గుర్తించామని, ఇంకా ఎవరైనా ఉంటే కమిటి సభ్యులు వివరాలు అందించాలని తెలిపారు. గుర్తించిన వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు, వెండింగ్ సర్టిఫికేట్స్ అందించడం, వెండింగ్ జోన్లు ఏర్పాటు చేసి, ఆయా జోన్లలో వీధి వ్యాపారులకు మార్కింగ్ ఇస్తామన్నారు. అనంతరం వెండింగ్ పాలిసిలో బైలా, గ్రీన్, రెడ్, అంబర్ వెండింగ్ జోన్ల వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కమిటి సభ్యులకు వివరించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, ఏ.సి.పి.లు కాలేష, బాబురావు, అజయ్ కుమార్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పన్ను బకాయిలు చెల్లించాలి

నగరపాలక సంస్థకు ఉన్న పన్ను బకాయిలను పూర్తి స్థాయిలో చెల్లించి, నగరాభివృద్ధికి సహకరించాలి, నిర్మాణాలకు ముందే ఖాళీ స్థల పన్నులు చెల్లిస్తేనే ఆక్యుపెన్సీ, మార్టిగేజ్ రిలీజ్ చేస్తామని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. గుంటూరు నగరంలోని జిటి రోడ్‌లో నిర్మించిన జ్యోతిర్మయి ప్రాపర్టీస్ నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఖాళీ స్థల పన్ను రూ.1.5 కోట్ల చెక్‌ను మంగళవారం నగర కమిషనర్‌కి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.నాగ వంశీ అందించారు.

రేపు జీవీ కృష్ణారావు వర్థంతి సభ

విశాలాంధ్ర-గుంటూరు : అమరజీవి కామ్రేడ్ జీవీ కృష్ణారావు 6వ వర్థంతి సభ డిసెంబర్ 1న సంగడిగుంట ఏటుకూరు రోడ్డులోని రేగుల రాఘవయ్య భవన్ వద్ద నిర్వహించనున్నట్లు హమాలీ(ముఠా) ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన ఆంజనేయులు, జీవీకే మెమోరియల్ ట్రస్ట్ కన్వీనర్ అమ్మిశెట్టి శివ తెలిపారు. స్థానిక రేగుల రాఘవయ్య భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నగర ముఠా కార్మిక సంఘం, సీపీఐ, ఏఐటీయూసీ నగర సమితులు, జీవీ కృష్ణారావు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు జరిగే సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, హమాలీ(ముఠా) ఫెడరే షన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రతి సంవ త్సరం వివిధ రంగాలలో సేవలందించిన ఒకరికి జీవీకే మెమోరియల్ అవార్డును అందజేస్తారని, ఈ సంవత్సరం సీపీఐ గుంటూరు జిల్లా మాజీ కార్యదర్శి, నరసరావుపేట పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ వై.చెంచయ్యకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు వివరించారు. జీవీ కృష్ణారావు రాష్ట్ర వ్యాప్తంగా హమాలీ(ముఠా) ఫెడరేషన్, భవన నిర్మాణం, సివిల్ సప్లయిస్, అసంఘటిత రంగ కార్మికులకు సంఘాలను నిర్మించి, కార్మికుల సంక్షేమానికి గర్వించదగిన పాత్ర నిర్వహించారని గుర్తుచేశారు. గుంటూరు నగరంలో భూపోరాటాలు నిర్వహించి వేలాది మందికి గూడు కల్పించడంతో పాటు అనేక కాలనీల నిర్మాణానికి ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు. పార్టీ, ఏఐటీయూసీలో అనేక హోదాలలో పనిచేసిన ఆయన కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తి కోసం నిరంతరం శ్రమించారని అన్నారు. వర్థంతి సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ నగర గౌరవాధ్యక్షులు జి.సురేష్‌బాబు, అధ్యక్షులు రావుల అంజిబాబు, జీవీకే మెమోరియల్ ట్రస్ట్ మెంబర్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బేస్ బాల్ పోటీలకు జడ్పీ విద్యార్థులు

విశాలాంధ్ర-శావల్యాపురం : శ్రీకాకుళంలో జరగబోయే రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరపున ప్రాతినిథ్యం వహించేం దుకు కారుమంచి జడ్పీ పాఠశా ల విద్యార్థులు బత్తుల యస్వత్ అండర్-17 జట్టుకు, మల్లాపరపు వినయ్ కుమార్ అండర్-14 జట్టుకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర రంగారావు మంగళవారం తెలిపారు. ఈ నెల 26న మేడికొండూరు మండలం మందపాడు జడ్పీ పాఠశాలలో జరిగిన స్కూల్ గేమ్స్‌లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. డిసెంబరు 19 నుంచి 22 వరకు శ్రీకాకుళంలో జరగబోయే బేస్ బాల్ పోటీలలో ఇద్దరు పాల్గొననున్నట్లు తెలిపారు.

సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి

విశాలాంధ్ర - నకరికల్లు : మండలంలో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి వేడుకలను మంగళవారం వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తుంగతుర్తి విశ్వనాధశాస్త్రీ, కృష్ణ మూర్తి శాస్త్రీలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి వారి కావడి వేడుక గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం పంచామృతాలు, పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలు, సుగంధ లేపనాలతో విశేష అభిషేకాలు, హోమాలు, స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

జగనన్న విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-శావల్యాపురం: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యా ర్థుల అభ్యున్నతికి సహకరిస్తున్న గుంటూరు జిల్లా పరిషత్ వారికి ప్రత్యేక అబినందనలను తెలుపుతున్నామని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కనిగిరి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వేల్పూరు జడ్పీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థులకు జగనన్న విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్‌ను మంగళవారం పంపిణీ చేశారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక పోలీస్ స్టేషన్‌ను మంగళవారం నరసరావుపేట డీఎస్పీ కె.విజయభాస్కర్ తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించి తగు సూచనలు చేశారు. విధినిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా ఈ స్టేషన్‌ను తనిఖీ చేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

క్యారమ్స్ జిల్లా జట్ల ఎంపిక

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని సాదినేని చౌదరయ్య స్కూల్లో క్యారమ్స్ సెలక్షన్స్ పోటీలు మంగళవారం నిర్వహించారు. అండర్-14,17,19 విభాగాల్లో బాలబాలికల జిల్లా జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు త్వరలోనే నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని సెలక్టర్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా ధనలక్ష్మి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ ఎం.లింగయ్యచౌదరి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు, స్కూల్ డైరెక్టర్ ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్‌కే ఎండీ బాష పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు దండమూడి మనోజ్ మృతి

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ సీనియర్ నాయకులు, చిర్రా వూరు మాజీ సర్పంచ్, తాడేపల్లి బాలాజీ గ్యాస్ కంపెనీ యజమాని దండమూడి మనోజ్ కుమార్ మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో మృతి చెందారు. ఆయన కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతూ ఓ ప్రైవే టు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పలువురు రాజకీయ పార్టీ నాయకులు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.